# నోటిఫికేషన్ సంఖ్య. 01/2023, తేదీ: 25/03/2023

## (ఆర్. సి. నం. 981/2023/B3)

## షెడ్యూల్డ్ కులముల/షెడ్యూల్డ్ తెగల బ్యాక్‌లాగ్ రిక్రూట్‌మెంట్– 2023: గుంటూరు జిల్లా

### పేరా-1:

1.1 పూర్వపు ఉమ్మడి గుంటూరు జిల్లా (Erstwhile Guntur District) యందలి షెడ్యూల్డ్ కులముల / షెడ్యూల్డ్ తెగల బ్యాక్‌లాగ్ పోస్టుల (54 పోస్టులు) భర్తీ కొరకు ఆన్‌లైన్ లో దరఖాస్తులు ఆహ్వానించ బడుతున్నాయి. అభ్యర్థుల వయస్సు 01.07.2022 నాటికి 18-52 సంవత్సరాల మధ్య గల వారై ఉండవలెను.

1.2 ఆసక్తి గల అభ్యర్థులు 28.03.2023 నుండి 11.04.2023 వరకు అధికారిక వెబ్‌సైట్ https://www.gunturap.in/2023 ద్వారా ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకోవలెను .

1.3 పై బ్యాక్‌లాగ్ పోస్టుల కోసం దరఖాస్తు చేసుకోవాలనుకునే దరఖాస్తుదారు, పై తెలిపిన వెబ్‌సైట్ ను సందర్శించాల్సి ఉంటుంది. దరఖాస్తుదారు తమ వివరాలను నమోదు చేసిన వెంటనే రిజిస్ట్రేషన్ నంబరు జనరేట్ చేయబడుతుంది. దీనిని కాపీ చేసుకుని తదుపరి ఉత్తర ప్రత్యుత్తరాల కొరకు భద్రపరచుకోవలెను.

1.4 సదరు పోస్టుకు కావలసిన ప్రాథమిక విద్యార్హత (పేరా నెం. 1.7 లో ప్రస్తావించిన విధముగా) లో సాధించిన **మార్కుల ఆధారంగా** పోస్టుకు ఎంపిక చేయబడతారు.

1.5 నిర్దేశిత గడువు అనగా 11.04.2023 వరకు దరఖాస్తుదారుడు తన వివరాలు సరిచేసుకోవడం (EDIT) కోసం సదరు వెబ్‌సైట్‌ని సందర్శించాల్సి ఉంటుంది. సంబంధిత ఉత్తర ప్రత్యుత్తరములకు సదరు వెబ్‌సైట్ లోనమోదు చేయబడిన వివరాలు మాత్రమే పరిగణలోకి తీసుకోబడుతుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యక్తిగత సంప్రదింపులు జరుపబడవు.

1.6 ఈ బ్యాక్‌లాగ్ పోస్టుల నియామక నోటిఫికేషన్ లో పేర్కొనబడిన నియమ నిబంధనలు మరియు షరతుల ప్రకారం అర్హత ఉన్న అభ్యర్థులు ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. నిర్దేశించబడిన వెబ్‌సైట్ అయిన https://www.gunturap.in/2023 లో కాకుండా వ్యక్తిగతంగా కానీ మరి ఏ ఇతర మాధ్యమాల ద్వారా కానీ పంపబడిన అప్లికేషన్లు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబడవు. అభ్యర్థి ద్వారా సమర్పించబడిన దరఖాస్తు ఫారం ను, అతను / ఆమె నోటిఫికేషన్ ను పూర్తిగా చదివినట్లు మరియు అక్కడ పేర్కొన్న నియమ నిబంధనలు మరియు షరతులకు కట్టుబడి ఉన్నట్లుగా పరిగణించబడుతుంది.

1.7 పోస్టు ఖాళీలు మరియు ప్రాథమిక విద్యార్హత వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| క్ర.సం. సంఖ్య | పోస్టు | ఖాళీల సంఖ్య | | | | | ప్రాథమిక విద్యార్హత |
|---|---|---|---|---|---|---|---|
| | | మొత్తం | ఎస్.సి. | | ఎస్.టి. | | |
| | | | జ. | స్త్రీ. | జ. | స్త్రీ. | |
| 1 | జూనియర్ అసిస్టెంట్ | 2 | 0 | 1 | 0 | 1 | భారతదేశంలోని గుర్తించబడిన ఏ విశ్వవిద్యాలయం నుండైనా పొందిన బ్యాచిలర్ డిగ్రీని కలిగి ఉండాలి. కేంద్ర చట్టం ద్వారా గానీ లేదా రాష్ట్ర చట్టం ద్వారా గానీ లేదా ప్రొవిన్షియల్ చట్టం ద్వారా గానీ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ద్వారా కానీ లేక తత్సమానమైన విద్యార్హత కలిగిఉండాలి. |
| 2 | జూనియర్ స్టెనో | 1 | 0 | 0 | 0 | 1 | I) భారతదేశంలోని గుర్తించబడిన ఏ విశ్వవిద్యాలయం నుండైనా పొందిన బ్యాచిలర్ డిగ్రీని కలిగి ఉండాలి. కేంద్ర చట్టం ద్వారా గానీ లేదా రాష్ట్ర చట్టం ద్వారా గానీ లేదా ప్రొవిన్షియల్ చట్టం ద్వారా గానీ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ద్వారా కానీ లేక తత్సమానమైన విద్యార్హత కలిగిఉండాలి. **మరియు** ii) స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ ద్వారా |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | నిర్వహింపబడిన ప్రభుత్వ సాంకేతిక పరీక్షలో టైప్ రైటింగ్‌లో హయ్యర్ గ్రేడ్ ద్వారా ఇంగ్లీష్ మరియు తెలుగు భాషలలో ఉత్తీర్ణులై ఉండాలి.<br>**మరియు**<br>iii) స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ ద్వారా నిర్వహింపబడి నప్రభుత్వ సాంకేతిక పరీక్షలో ఉన్నత గ్రేడ్ ద్వారా షార్ట్ హ్యాండ్ ఇంగ్లీష్ మరియు తెలుగు భాషలలో ఉత్తీర్ణులై ఉండాలి.<br>గమనిక: అయితే టైప్ రైటింగ్ లేదా షార్ట్ హ్యాండ్‌లో హయ్యర్ గ్రేడ్‌లో ఉత్తీర్ణులైన వ్యక్తులు అందుబాటులో లేనట్లయితే, లోయర్ గ్రేడ్ ద్వారా పరీక్షలో ఉత్తీర్ణులైన వారిని నియమించవచ్చు. |
| 3 | టైపిస్ట్ | 3 | 0 | 2 | 0 | 1 | I) భారతదేశంలోని గుర్తించబడిన ఏ విశ్వవిద్యాలయం నుండైనా పొందిన బ్యాచిలర్ డిగ్రీని కలిగి ఉండాలి. కేంద్ర చట్టం ద్వారా గానీ లేదా రాష్ట్ర చట్టం ద్వారా గానీ లేదా ప్రొవిన్షియల్ చట్టం ద్వారా గానీ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ద్వారా కానీ లేక తత్సమానమైన విద్యార్హత కలిగి ఉండాలి.<br>**మరియు**<br>ii) స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ ద్వారా నిర్వహింపబడినప్రభుత్వ సాంకేతిక పరీక్షలో టైప్ రైటింగ్‌లో హయ్యర్ గ్రేడ్ ద్వారా ఇంగ్లీష్ మరియు తెలుగు భాషలలో ఉత్తీర్ణులై ఉండాలి.<br>గమనిక: ఒకవేళ టైప్ రైటింగ్ హయ్యర్ గ్రేడ్‌లో ఉత్తీర్ణులైన వ్యక్తులు అందుబాటులో లేనట్లయితే, లోయర్ గ్రేడ్ ద్వారా పరీక్షలో ఉత్తీర్ణులైన వారిని నియమించవచ్చు. |
| 4 | మ్యాట్రన్ – కం – స్టోర్ కీపర్ | 1 | 0 | 1 | 0 | 0 | i) భారతదేశంలోని గుర్తించబడిన ఏ విశ్వవిద్యాలయం నుండైనా పొందిన బ్యాచిలర్ డిగ్రీని కలిగి ఉండాలి. కేంద్ర చట్టం ద్వారా గానీ లేదా రాష్ట్ర చట్టం ద్వారా గానీ లేదా ప్రొవిన్షియల్ చట్టం ద్వారా గానీ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ద్వారా కానీ లేక తత్సమానమైన విద్యార్హత కలిగి ఉండాలి.<br>**మరియు**<br>ii) భారతదేశంలోని గుర్తించబడిన ఏ విశ్వవిద్యాలయం నుండైనా B.Ed. డిగ్రీ లేదా తత్సమానమైన విద్యార్హత కలిగి ఉండవలెను. |
| 5 | ఆఫీస్ సబార్డినేట్ | 8 | 0 | 1 | 5 | 2 | i) 7వ తరగతి లేదా తత్సమానమైన పరీక్ష నందు ఉత్తీర్ణులై ఉండాలి.<br>**మరియు**<br>ii) సైకిల్ తొక్కగలిగిన వారై ఉండాలి. |
| 6 | మెసెంజర్ | 2 | 0 | 0 | 2 | 0 | i) 7వ తరగతి లేదా తత్సమానమైన పరీక్ష నందు ఉత్తీర్ణులై ఉండాలి.<br>**మరియు**<br>ii) సైకిల్ తొక్కగలిగిన వారై ఉండాలి. |
| 7 | ల్యాబ్ అసిస్టెంట్ | 1 | 0 | 0 | 0 | 1 | i) 7వ తరగతి లేదా తత్సమానమైన పరీక్ష నందు ఉత్తీర్ణులై ఉండాలి.<br>**మరియు**<br>ii) సైకిల్ తొక్కగలిగిన వారై ఉండాలి. |
| 8 | ల్యాబ్ అటెండర్ | 1 | 0 | 1 | 0 | 0 | i) స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ ద్వారా నిర్వహింపబడిన 3 సంవత్సరముల మెకానికల్ / ఎలక్ట్రికల్ |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | ఇంజనీరింగ్ డిప్లొమా నందు ఉత్తీర్ణులై ఉండవలెను లేదా ఏదేని రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ ద్వారా ITI మెకానికల్ / ఎలక్ట్రికల్ ట్రేడ్ ల నందు ఉత్తీర్ణులై ఉండవలెను.<br>**మరియు**<br>ii) ఏదేని విద్యా సంస్థ యందు తప్పనిసరిగా ఒక ఏడాది ల్యాబ్ అటెండర్ గా పని చేసిన అనుభవం ఉండవలెను.<br>గమనిక: అర్హులైన డిప్లొమా అభ్యర్థులు లభించని యెడల మాత్రమే ITI అభ్యర్థులను పరిగణలోకి తీసుకోబడును మరియు ఒక ఏడాది పని అనుభవం అను నిబంధన కేవలం అర్హత మాత్రమే గాని మెరిట్ కోసం పరిగణించబడదు. మెరిట్ ను పరిగణించేప్పుడు విద్యార్హత (డిప్లొమా / ITI) లో పొందిన మార్కులను మాత్రమే తీసుకోబడును. |
| 9 | వర్క్ షాప్ అటెండర్ | 1 | 0 | 1 | 0 | 0 | i) స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ ద్వారా నిర్వహింపబడిన 3 సంవత్సరముల మెకానికల్ / సివిల్ / ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ డిప్లొమా నందు ఉత్తీర్ణులై ఉండవలెను లేదా ఏదేని రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ ద్వారా ITI మెకానికల్ / సివిల్ / ఎలక్ట్రికల్ ట్రేడ్ ల నందు ఉత్తీర్ణులై ఉండవలెను.<br>**మరియు**<br>ii) ఏదేని విద్యా సంస్థ యందు తప్పనిసరిగా ఒక ఏడాది ల్యాబ్ అటెండర్ గా పని చేసిన అనుభవం ఉండవలెను.<br>గమనిక: అర్హులైన డిప్లొమా అభ్యర్థులు లభించని యెడల మాత్రమే ITI అభ్యర్థులను పరిగణలోకి తీసుకోబడును మరియు ఒక ఏడాది పని అనుభవం అను నిబంధన కేవలం అర్హత మాత్రమే గాని మెరిట్ కోసం పరిగణించబడదు. మెరిట్ ను పరిగణించేప్పుడు విద్యార్హత (డిప్లొమా / ITI) లో పొందిన మార్కులను మాత్రమే తీసుకోబడును. |
| 10 | స్కిల్డ్ వర్క్ మ్యాన్ | 1 | 0 | 0 | 0 | 1 | i) స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ ద్వారా నిర్వహింపబడిన 3 సంవత్సరముల మెకానికల్ / ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ డిప్లొమా నందు ఉత్తీర్ణులై ఉండవలెను లేదా ఏదేని రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ ద్వారా ITI మెకానికల్ / ఎలక్ట్రికల్ ట్రేడ్ ల నందు ఉత్తీర్ణులై ఉండవలెను.<br>**మరియు**<br>ii) తప్పనిసరిగా ఒక ఏడాది ల్యాబ్ అటెండర్ గా పని చేసిన అనుభవం ఉండవలెను.<br>గమనిక: అర్హులైన డిప్లొమా అభ్యర్థులు లభించని యెడల మాత్రమే ITI అభ్యర్థులను పరిగణలోకి తీసుకోబడును. |
| 11 | ఫిషర్ మ్యాన్ | 1 | 0 | 1 | 0 | 0 | i) 7వ తరగతి లేదా తత్సమానమైన పరీక్ష నందు ఉత్తీర్ణులై ఉండాలి.<br>**మరియు**<br>ii) ఏలూరు నందు బాడంపుడి లో గల ఫిషరీస్ ట్రైనింగ్ సెంటర్ నందు తప్పనిసరిగా 3నెలలు ఇన్లాండ్ ఫిషరీస్ నందు శిక్షణ పొందివుండాలి. |
| 12 | శానిటరీ (పబ్లిక్ హెల్త్) మేస్త్రి | 1 | 0 | 0 | 0 | 1 | i) 7వ తరగతి లేదా తత్సమానమైన పరీక్ష నందు ఉత్తీర్ణులై ఉండాలి.<br>**మరియు**<br>ii) సైకిల్ తొక్కగలిగిన వారై ఉండాలి. |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 13 | వాచ్‌మ్యాన్ | 9 | 0 | 2 | 3 | 4 | i) 5వ తరగతి లేదా తత్సమానమైన పరీక్ష నందు ఉత్తీర్ణులై ఉండాలి.<br>**మరియు**<br>ii) ఎక్స్- సర్వీస్ మెన్ లేదా సివిల్ డిఫెన్స్ లో ట్రైనింగ్ అయిన వారు లేదా హోంగార్డ్ గా ట్రైనింగ్ అయిన వారు గాని అయి ఉండాలి<br>iii) సైకిల్ తొక్కగలిగిన వారై ఉండాలి.<br>గమనిక : ఒకవేళ ఎక్స్- సర్వీస్ మెన్ కేటగిరి లో మహిళా అభ్యర్థులు లేని యెడల పురుష అభ్యర్థులకు అవకాశం ఇవ్వబడును. ఎక్స్ - సర్వీస్ మెన్ (మహిళా / పురుష ) అభ్యర్థులు లేని యెడల మాత్రమే సివిల్ డిఫెన్స్ లో ట్రైనింగ్ అయిన వారికి లేదా హోంగార్డ్ గా ట్రైనింగ్ అయిన వారికి అవకాశం ఇవ్వబడును. |
| 14 | వాటర్ మ్యాన్ | 1 | 0 | 1 | 0 | 0 | i) 5వ తరగతి లేదా తత్సమానమైన పరీక్ష నందు ఉత్తీర్ణులై ఉండాలి.<br>**మరియు**<br>ii) సైకిల్ తొక్కగలిగిన వారై ఉండాలి. |
| 15 | స్వీపర్ | 3 | 1 | 1 | 0 | 1 | తెలుగు **లేదా** ఇంగ్లీష్ భాషలో చదవడం మరియు వ్రాయడం వచ్చి ఉండాలి. |
| 16 | పబ్లిక్ హెల్త్ వర్కర్ | 12 | 3 | 2 | 4 | 3 | తెలుగు **లేదా** ఇంగ్లీష్ భాషలో చదవడం మరియు వ్రాయడం వచ్చి ఉండాలి. |
| 17 | గ్యాంగ్ మజ్దూర్ | 2 | 0 | 0 | 2 | 0 | తెలుగు **లేదా** ఇంగ్లీష్ భాషలో చదవడం మరియు వ్రాయడం వచ్చి ఉండాలి. |
| 18 | డ్రైయిన్ క్లీనర్ | 1 | 0 | 0 | 0 | 1 | తెలుగు **లేదా** ఇంగ్లీష్ భాషలో చదవడం మరియు వ్రాయడం వచ్చి ఉండాలి. |
| 19 | కళాసి | 1 | 1 | 0 | 0 | 0 | తెలుగు **లేదా** ఇంగ్లీష్ భాషలో చదవడం మరియు వ్రాయడం వచ్చి ఉండాలి. |
| 20 | హోల్ టైమ్ సర్వెంట్ | 1 | 0 | 1 | 0 | 0 | తెలుగు **లేదా** ఇంగ్లీష్ భాషలో చదవడం మరియు వ్రాయడం వచ్చి ఉండాలి. |
| 21 | లస్కర్ | 1 | 0 | 1 | 0 | 0 | ఏదేని రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ ద్వారా ITI డ్రాఫ్ట్ మ్యాన్ సివిల్ ట్రేడ్ నందు ఉత్తీర్ణులై ఉండాలి. |
| | **మొత్తం** | **54** | **5** | **16** | **16** | **17** | |

## పేరా-2: అర్హత:

2.1 అభ్యర్థి తప్పనిసరిగా షెడ్యూల్డ్ కులముల/ షెడ్యూల్డ్ తెగ లకు చెందిన వారై ఉండవలెను.

2.2 అభ్యర్థి పూర్వపు ఉమ్మడిగుంటూరు జిల్లా (Erstwhile Guntur District) కు చెందిన స్థానిక నివాసి (local) అయి ఉండాలి.

2.3 పోస్ట్ కోసం నిర్దేశించిన కనీస విద్య (basic qualification) మరియు ఇతర అర్హతలు అభ్యర్థి విధిగా కలిగి ఉండాలి. (ఇందుకోసం పేరా నం. 1.7 ను చూడవలెను)

2.4 అభ్యర్థి యొక్క వ్యక్తిత్వం (character) మరియు పూర్వప్రవర్తన (antecedents) కూడా ప్రభుత్వ సేవ కోసం ఆ అభ్యర్థి యొక్క అర్హతలను నిర్ధారింపగలవు.

## పేరా-3: విద్యార్హతలు:

ఈ నోటిఫికేషన్ ప్రకటించే తేదీ నాటికి అభ్యర్థి పేరా నెంబర్ 1.7 లో పేర్కొనబడిన విద్యార్హతను కలిగి ఉండాలి. నిర్దేశిత విద్యార్హతలు కాకుండా తత్సమాన అర్హతల విషయంలో తుది నిర్ణయం జిల్లా సెలెక్షన్ కమిటీకి చెంది ఉంటుంది.

గమనిక: ఈ నోటిఫికేషన్‌లో పేర్కొనబడిన నిర్దేశిత అర్హతలు కాకుండా దరఖాస్తుదారు సమానమైన అర్హతను కలిగి ఉంటే, దరఖాస్తుదారుడు దానికి సంబంధిచిన **ప్రభుత్వ ఉత్తర్వుల కాపీని, దరఖాస్తును సమర్పించడానికి చివరి తేదీ నుండి 7 రోజుల్లోపు జిల్లా సెలక్షన్ కమిటీకి సమర్పించాలి. అలా సమర్పించని యెడల అటువంటి దరఖాస్తులు తిరస్కరించబడును.**

## పేరా- 4 రిజర్వేషన్లు:

4.1. షెడ్యూల్డ్ కులముల/షెడ్యూల్డ్ తెగలబ్యాక్ లాగ్ రిక్రూట్మెంట్ లో షెడ్యూల్డ్ తెగలు, షెడ్యూల్డ్ కులాలకు సంబంధించి రిజర్వేషన్లు మాత్రమే వర్తిస్తాయి.

4.2. కులం & కమ్యూనిటీ: జి.ఓ.ఎం.ఎస్.నెం.58, ఎస్. డబ్ల్యూ. (జె) డిపార్ట్మెంట్, తేదీ:12.05.1997 ప్రకారం సంబంధిత అధికారి ద్వారా జారీ చేయబడిన కమ్యూనిటీ సర్టిఫికేట్ తగిన సమయంలో సమర్పించాలి. ఆంధ్రప్రదేశ్ స్టేట్ మరియు సబార్డినేట్ సర్వీస్ రూల్స్ ప్రకారం, రూల్ -2 (28) వివరణ: ఎస్. సి. రిజర్వేషన్ కోసం క్లెయిమ్ చేసేంతవరకు, హిందూ మతము కాకుండా వేరే మతాన్ని ప్రకటించే వ్యక్తిని షెడ్యూల్డ్ కులంలో సభ్యులుగా పరిగణిస్తారు. అయితే, బౌద్ధ మతంలోకి మారిన షెడ్యూల్డ్ కులముల వారిని షెడ్యూల్డ్ కులముల వారిగానే పరిగణించబడతారు. ఇతర రాష్ట్రాలకు చెందిన ఎస్సీలు మరియు ఎస్టీలు రిజర్వేషన్ కోసం అర్హులు కాదు.

## పేరా– 5: స్థానికత:

5.1 ఈ బ్యాక్ లాగ్ పోస్టుల నోటిఫికేషన్ పూర్వపు ఉమ్మడి గుంటూరు జిల్లా (Erstwhile Guntur District) స్థానిక అభ్యర్థుల కోసం మాత్రమే నిర్దేశించబడినది కావున స్థానికేతర అభ్యర్థులు అనర్హులు.

5.2 జి. ఓ. ఎం. ఎస్. నెం.674, జనరల్ అడ్మినిస్ట్రేషన్ (యస్. పి. ఎఫ్. – ఏ) డిపార్ట్మెంట్, తేదీ: 20.10.1975 లో నిర్దేశించినట్లుగా స్టడీ లేదా రెసిడెన్స్ కు సంబంధించి, అభ్యర్థి "స్థానిక అభ్యర్థి" గా దరఖాస్తు చేసుకోవడానికి ఒకే ధృవీకరణ పత్రం వీలు కల్పిస్తుంది మరియు జి. ఓ. ఎం. ఎస్. నెం.168, సాధారణ పరిపాలన (యస్. పి. ఎఫ్. – ఏ) శాఖ., తేదీ: 10.03.1977 లో నిర్దేశించిన మార్గదర్శకాలు కూడా అనుసరించాల్సిన అవసరం ఉంది.

5.3 జూన్ 2, 2014 నుండి జూన్ 1, 2021 మధ్య తెలంగాణ నుండి ఆంధ్రప్రదేశ్‌కు వలస వచ్చిన అభ్యర్థులు జి. ఓ. ఎం. ఎస్. నెం.130 సాధారణ పరిపాలన (యస్. పి. ఎఫ్. & ఎం. సి.) డిపార్ట్ మెంట్, తేదీ 29.10.2019 లోని నిబంధనల ప్రకారం సర్క్యులర్ మెమో నం.4136/ఎస్.పి.ఎఫ్. & ఎం.సి.)/2015-5, తేదీ. 20.11.2017 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చే జారీచేయబడిన **లోకల్ స్టేటస్ సర్టిఫికెట్** ను సంబంధిత అధికారి నుండి పొందాలి మరియు ధృవీకరణ పత్రాలు పరిశీలన చేసేటప్పుడు సదరు సర్టిఫికేట్ ను సమర్పించవలెను.

5.4 అభ్యర్థి తన స్థానికతను నిరూపించుకొనుటకు 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివిన స్టడీ సర్టిఫికెట్లు మరియు వారు దరఖాస్తు చేసుకున్న పోస్టు కి నిర్దేశించబడిన ప్రాథమిక విద్యార్హత వరకు గల స్టడీ సర్టిఫికెట్లు మరియు అమలులో వున్న రూల్స్ లలో పేర్కొనబడిన ఏదేని ఇతర సర్టిఫికెట్లను సమర్పించవలెను.

## పేరా– 6: వయస్సు :

అభ్యర్థి వయస్సు తేది: 01.07.2022 నాటికి కనిష్టంగా 18 సంవత్సరాలు మరియు గరిష్టంగా 52 సంవత్సరాలు ఉండాలి.

గమనిక: 18 సంవత్సరాల కంటే తక్కువ మరియు 52 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్నవారు అర్హులు కాదు.

## పేరా - 7 : దరఖాస్తు ఎలా చేయాలి:

7.1 ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకొనుటకు https://www.gunturap.in/2023వెబ్‌సైట్ ను సందర్శించాల్సి ఉంటుంది.

7.2 ఆన్‌లైన్ అప్లికేషన్‌ను పూరించే ముందు వెబ్‌సైట్‌లో "ఆన్‌లైన్ అప్లికేషన్ నమోదు విధానము" నందు అందించిన సూచనలను పరిశీలించండి.

7.3 "ఆన్‌లైన్ అప్లికేషన్" పైన క్లిక్ చేయడం ద్వారా మీరు "ఆన్‌లైన్ అప్లికేషన్ పూరించుటకు సూచనలు" కనుగొంటారు మరియు సదరు సూచనలను జాగ్రత్తగా చదవండి.

7.4 సూచనలను చదివిన తర్వాత, మీరు "PROCEED TO APPLICATION" పైన క్లిక్ చేయడం ద్వారా మీకు "దరఖాస్తుదారుల వివరాల నమోదు (APPLICANT DETAILS ENTRY)" చేసుకొను ఫారం ఓపెన్ అవుతుంది. సదరు ఫారంలో మీరు దరఖాస్తు చేయదలచిన పోస్ట్ ను ఎంచుకుని, ఆపై దరఖాస్తు కులమును ఎంచుకుని, ఆపై "PROCEED"పై క్లిక్ చేయండి. ఇప్పుడు మీ పూర్తి వివరాలను నమోదు చేయడానికి మీకు ఆన్‌లైన్ అప్లికేషన్ చూపబడుతుంది. వివరాలను జాగ్రత్తగా పూరించి, డిక్లరేషన్‌ను చదివి, ఆపై "SUBMIT" పై క్లిక్ చేయండి.

7.5 ఆన్‌లైన్ అప్లికేషన్‌ను సమర్పించిన తర్వాత, మీకు "APPLICATION RECEIPT" (రశీదు)చూపబడుతుంది. అప్లికేషన్ రసీదును ప్రింట్ తీసుకుని భవిష్యత్ ఉత్తర ప్రత్యుత్తరాల కొరకు దానిని భద్రపరచు కొనవలెను.

7.6 దరఖాస్తుదారు ఆన్‌లైన్‌లో సమర్పించిన వివరాలను "అప్లికేషన్ సరిచూసుకొనుట" (VIEW YOUR APPLICATION) పై క్లిక్ చేయడం ద్వారా నమోదు చేయబడిన వివరాలు సరి చూసుకొనవచ్చును.

7.7 సమర్పించిన దరఖాస్తులో ఏవైనా మార్పులు ఉంటే, అభ్యర్థి హోమ్ పేజీలో అందించిన "అప్లికేషన్ నవీకరణ" (EDIT APPLICATION DETAILS) పై క్లిక్ చేసి తగు మార్పులు చేసుకొనవచ్చును. నమోదు చేసిన వివరాలపై సంతృప్తి చెందిన తర్వాత, దరఖాస్తుదారు "అప్లికేషన్ ప్రింట్" పై క్లిక్ చేయడం ద్వారా ఆన్‌లైన్ అప్లికేషన్ యొక్క ప్రింట్‌ను తీసుకోవచ్చు మరియు భవిష్యత్ ఉత్తర ప్రత్యుత్తరాల కొరకు దానిని భద్రపరచుకొనవలెను.

**గమనిక:**

**ఎ).** తేదీ. 28.03.2023 ఉదయం 10:00 గంటల నుండి తేదీ. 11.04.2023 సాయంత్రం 05:00 గంటల వరకు మాత్రమే ఆన్‌లైన్ దరఖాస్తు రిజిస్ట్రేషన్ మరియు దరఖాస్తు వివరాలను సవరించడం (Edit) అనుమతించబడుతుంది. తదుపరి తేదీలలో ఏవిధమైన మార్పులు చేర్పులు అనుమతించబడవు.

**బి).** అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తును సమర్పించేటప్పుడు దరఖాస్తుదారు ఏవైనా తప్పిదాలు చేసిన యెడల అందుకు జిల్లా సెలక్షన్ కమిటీ బాధ్యత వహించదు. అందువల్ల దరఖాస్తుదారులు దరఖాస్తును సమర్పించే ముందు పేర్కొనబడిన సూచనలను ఖచ్చితంగా పాటించవలెను.

**సి).** అసంపూర్తిగా/తప్పుగా ఉన్న దరఖాస్తులు తిరస్కరించబడతాయి. నిర్దిష్ట గడువు తరువాత సమర్పించబడిన ఏ విధమైన సమాచారం అయిననూ జిల్లా సెలక్షన్ కమిటీ ఎట్టి పరిస్థితుల్లోనూ స్వీకరించదు. స్క్రూటినీ సమయంలో అభ్యర్థిచే చేయబడిన ఏదైనా తప్పిదాలు గుర్తించినట్లయితే, రిక్రూట్‌మెంట్ ప్రక్రియ యొక్క చివరి దశకు వచ్చినప్పటికీ లేదా తదుపరి దశలలో కూడా వారి అభ్యర్థిత్వం తిరస్కరించబడుతుంది మరియు శిక్షకు కూడా బాధ్యత వహించగలరు.

## పేరా- 8: నియామక ప్రక్రియ:

8.1 జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా నియామక ప్రక్రియ జరుగుతుంది.

8.2 జి.ఓ. ఎం.ఎస్. నెం. 126 &127 సాధారణ పరిపాలన (సేవలు-ఎ) విభాగం తేదీ: 19.10.2022 ప్రకారం అభ్యర్థులకు ఎటువంటి వ్రాతపరీక్షలు మరియు ఇంటర్వ్యూలు ఉండవు.

8.3 పేరా నెంబర్ 1.7 లో ప్రస్తావించబడిన ప్రాథమిక విద్యార్హత పరీక్షలలో పొందిన మార్కుల ఆధారంగా మాత్రమే అభ్యర్థులు ఎంపిక చేయబడతారు.

8.4 పేరా 1.7 లో నిర్దేశించబడిన ప్రాథమిక విద్యార్హత లో అభ్యర్థి పొందిన మార్కుల ఆధారంగా మాత్రమే మెరిట్ పరిగణించబడుతుంది. ఏదైనా పాఠశాల / కళాశాల / విశ్వవిద్యాలయం, మార్కుల పద్ధతి కాకుండా GPA, CGPA అను గ్రేడ్ పాయింట్లలో విద్యార్హత సర్టిఫికేట్ ఇచ్చినట్లయిన, మెరిట్‌ని నిర్ణయించడానికి అందులో పొందిన గ్రేడ్ పాయింట్ల సగటును 100 శాతానికి లెక్కించి తీసుకోబడును. (ఉదా: ఒక అభ్యర్థి 8.4 GPA/CGPA పొందినట్లయితే, అది 84%గా లెక్కించబడుతుంది. ఒకవేళ సంబంధిత పాఠశాల / కళాశాల / విశ్వవిద్యాలయం GPA/CGPAని 79% మార్కులుగా మార్చినట్లయితే, ఈ మార్కుల శాతం మాత్రమే మెరిట్‌కు పరిగణించబడుతుంది). పైన పేర్కొన్న పద్ధతులు మినహా, ఏదైనా పాఠశాల / కళాశాల / విశ్వవిద్యాలయం A+, A, B+, B... లేదా A1, A2, B1, B2... లేదా 1st class, 2nd class... వంటి ఇతర గ్రేడ్‌లను ప్రదానం చేస్తే, సంబంధిత పాఠశాల / కళాశాల / విశ్వవిద్యాలయం నుండి మార్కుల జాబితాను పొందాల్సిన బాధ్యత అభ్యర్థి పైనే వుంటుంది మరియు ఆ మార్కులను మాత్రమే ఆన్‌లైన్ దరఖాస్తులో సమర్పించాలి.

8.5 పేరా నెంబర్ 1.7 లో ప్రస్తావించబడిన ప్రాథమిక విద్యార్హత పరీక్షలలో పొందిన మార్కులను ఆన్లైన్ అప్లికేషన్ లో తప్పుగా నమోదు చేసినయెడల సదరు అభ్యర్థిత్వాన్ని తిరస్కరించబడును.

8.6 ఒకవేళ ఇద్దరు గాని అంతకన్నా ఎక్కువ అభ్యర్థులు సమానమైన మార్కులు పొందినట్లైన, అభ్యర్థుల వయస్సు ప్రకారం ఎక్కువ వయస్సు ఉన్న వారిని ఎంపిక చేయబడును, ఒకవేళ ఆ అభ్యర్థులు ఒకే వయస్సు కలిగి ఉంటే వారి ప్రాథమిక విద్యార్హత పొందిన తేదీ పరిగణలోకి తీసుకొనబడును.

8.7 జి. ఓ. ఎం. ఎస్. నెం.133, జనరల్ అడ్మినిస్ట్రేషన్ (సర్వీసెస్ - డి) డిపార్ట్‌మెంట్ తేది: 12.05.2014 ప్రకారం జూనియర్ అసిస్టెంట్, టైపిస్ట్ మరియు జూనియర్ స్టెనోపోస్ట్ కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు కంప్యూటర్ మరియు అనుబంధ సాఫ్ట్‌వేర్ ద్వారా ఆఫీస్ ఆటోమేషన్ నందు నైపుణ్య పరీక్ష నిర్వహించ బడుతుంది. పైన పేర్కొన్న నైపుణ్య పరీక్ష ఒక అర్హత పరీక్ష మాత్రమే. నైపుణ్యత పరీక్ష లో పొందిన మార్కులు మెరిట్ ను లెక్కించడంలో పరిగణలోకి తీసుకొనబడవు.

8.8 ఎంపికైన అభ్యర్థుల యొక్క నియామకం అనేది వారు వైద్య పరీక్షలలో తగిన విధముగా ఆరోగ్యంగా ఉండటం పై ఆధారపడి ఉంటుంది మరియు అతను/ఆమె ఆరోగ్యంగా, చురుకైన అలవాట్లు మరియు ఎలాంటి శారీరక లోపం లేదా బలహీనత ఉండకూడదు.

8.9 నియామక ప్రక్రియలోని వివిధ దశలు, వాటి వివరాలు, ముఖ్యమైన తేదీలు మరియు తదితర సమాచారం సమయానుసారంగా అభ్యర్థుల కొరకు వెబ్‌సైట్ నందు పొందుపరచబడును మరి ఏ ఇతర మాధ్యమాల ద్వారా సమాచారం చేరవేయబడదు. కావున అభ్యర్థులు అందరూ తరచుగా వెబ్‌సైట్‌ను సందర్శించటం ద్వారా సదరు సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకొనవలెను.

8.10 పేరా 1.7 నందు ప్రాథమిక విద్యార్హత "తెలుగు లేదా ఇంగ్లీష్ భాషలో చదవడం మరియు వ్రాయడం వచ్చి ఉండాలి" గా ఉన్నపోస్టు లకు నోటిఫికేషన్ లో పేర్కొనబడిన ఖాళీల సంఖ్య కన్నా ఎక్కువ మంది అభ్యర్థులు దరఖాస్తు చేసినయెడల, సామర్థ్య నిర్ధారణ పరీక్ష ద్వారా అర్హులను ఎంపిక చేయబడును. సదరు సామర్థ్య నిర్ధారణ పరీక్ష నిర్వహణ స్థలం మరియు తేదీలు వెబ్‌సైట్‌నందు మాత్రమే సమయానుగుణంగా ప్రచురించబడును మరి ఏ ఇతర మాధ్యమాల ద్వారా సమాచారం చేరవేయబడదు. కావున అభ్యర్థులు అందరూ సదరు సమాచారం కొరకు తరచుగా వెబ్‌సైట్ సందర్శించటం ద్వారా తెలుసుకొనగలరు .

## పేరా – 9 నియామక ప్రక్రియ లోని ముఖ్యమైన చట్టపరమైన అంశాలు:

9.1. **ఖాళీలు:** నోటిఫికేషన్ లో జారీ చేయబడిన పోస్టులకు మాత్రమే నియామకం జరుగుతుంది. నోటిఫికేషన్ నందు పేర్కొనబడిన ఖాళీల సంఖ్య మారవచ్చును. ఎటువంటి వెయిటింగ్ లిస్ట్ ఉండదు..

9.2. నియామక ప్రక్రియ ఈ నోటిఫికేషన్ ప్రకారం మరియు ప్రభుత్వం జారీ చేసిన నియమాలు మరియు సూచనలకు లోబడి నిర్వహించబడుతుంది మరియు ఎప్పటికప్పుడు జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా అదనపు సూచనలు నిర్ణయించబడును.

9.3. నియామక ప్రక్రియ మొత్తం అత్యంత పారదర్శకతతో నిర్వహించబడుతుంది, మెరిట్ సూత్రాన్ని ఖచ్చితంగా పాటించేలా చూడబడుతుంది.

9.4. ప్రభుత్వ సర్వీస్/ అటానమస్ బాడీస్ / ప్రభుత్వ ఎయిడెడ్ సంస్థలు మొదలైన వాటిలో శాశ్వత లేదా తాత్కాలిక ప్రాతిపదికన పనిచేస్తున్న ఉద్యోగులు ఈ రిక్రూట్‌మెంట్ కోసం దరఖాస్తు చేసుకున్నచో, వారు వారి కార్యాలయపు అధికారి / డిపార్ట్ మెంట్ కు లిఖితపూర్వకంగా తెలియజేయాలి.

9.5 అభ్యర్థి తన నియామకం కోసం, తాను/ఆమె లేదా వారి బంధువులు లేదా స్నేహితులు లేదా ఇతరులు ఎవరి ద్వారానైనా అధికారికంగా లేదా అనధికారికంగా కానీ అదనపు మద్దతు కోసం ప్రయత్నించిన యెడల ఆ అభ్యర్థి నియామకానికి అనర్హులు.

9.6. ఓపెన్ యూనివర్సిటీలు / దూర విద్యా విధానం ద్వారా పొందిన డిగ్రీలు తప్పనిసరిగా దూర విద్యామండలి, భారత ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొంది ఉండాలి. అటువంటి డిగ్రీలను దూర విద్యా మండలి గుర్తించకపోతే వారి ప్రాధమిక విద్యార్హత అంగీకరించబడదు. ఏపైన సందేహాలు ఉన్నట్లయితే, అభ్యర్థులు దూర విద్యా మండలి ద్వారా వారి డిగ్రీలు / విశ్వవిద్యాలయాలు గుర్తించబడ్డాయి అని రుజువు పరచుటకు బాధ్యత వహించవలెను. అభ్యర్థులు జి.ఓ.ఆర్.టి.నెం.143, ఉన్నత విద్య (ఇ.సి.)డిపార్‌ట్‌మెంట్, తేదీ: 11.7.2018 మరియు సుప్రీంకోర్టు తీర్పు తేదీ: 3.11.2017 ని కూడా వీక్షించగలరు.

9.7. నోటిఫికేషన్ యొక్క తెలుగు కాపీ ఇంగ్లీష్ నోటిఫికేషన్ కు మక్కీ కి మక్కీ అనువాదం కాదు. అభ్యర్థుల సౌకర్యార్థం ఇవ్వబడింది. తెలుగు లో ఏదైనా అనువాద లోపం ఉన్నయెడల ఇంగ్లీష్ కాపీ ని ప్రామాణికంగా తీసుకోవాలి.

## పేరా–10: నోటిఫికేషన్‌కి అనుబంధం

అనుబంధం –I:జి.ఓ.ఎం.ఎస్.నెం.127 సాధారణ పరిపాలన (సేవలు-ఎ) విభాగం తేదీ: 19.10.2022.

అనుబంధం –II:జి.ఓ.ఎం.ఎస్.నెం.126 సాధారణ పరిపాలన (సేవలు-ఎ) విభాగం తేదీ: 19.10.2022.

అనుబంధం –III :అభ్యర్థికి సూచనలు.

అనుబంధం –IV :ఎస్.సి./ఎస్.టి.ల జాబితా.

## పేరా-11: అభ్యర్థుల ఎంపికలో జిల్లా సెలక్షన్ కమిటీదే అంతిమ నిర్ణయం:

సందర్భానుసారంగా దరఖాస్తును ఆమోదించడంలో లేదా తిరస్కరించడంలో జిల్లా సెలక్షన్ కమిటీ నిర్ణయమే అంతిమంగా ఉంటుంది. నోటిఫికేషన్‌లోని నిబంధనలు మరియు షరతులను మార్చడానికి మరియు సవరించడానికి జిల్లా సెలక్షన్ కమిటీకి కూడా హక్కు ఉంది మరియు ప్రక్రియ సమయంలో ఏ దశలో అయినా ఊహించలేని పరిస్థితుల కారణంగా లేదా ఏదైనా పరిపాలనా కారణాల వల్ల నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవడం అవసరమని జిల్లా సెలక్షన్ కమిటీ భావిస్తే, జిల్లా సెలక్షన్ కమిటీ అభ్యర్థులకు అటువంటి వివరాలను తెలియజేసి తగిన నిర్ణయం తీసుకుంటుంది.

స్థలం: గుంటూరు
తేదీ: 25/03 /2023

నోడల్ అధికారి మరియు జిల్లా కలెక్టరు
మరియు
చైర్మన్ , జిల్లా సెలక్షన్ కమిటీ, గుంటూరు

**అనుబంధం- I**

(జి.ఓ.ఎం.ఎస్.నెం.127 సాధారణ పరిపాలన (సేవలు-ఎ) విభాగం తేదీ: 19.10.2022.)

**GOVERNMENT OF ANDHRA PRADESH**
**ABSTRACT**

Recruitment – Filling up of backlog vacancies of Scheduled Castes and Scheduled Tribes – Extension of time limit up to 31.03.2023 – Orders – Issued.

---

GENERAL ADMINSTRATION (SERVICES-A) DEPARTMENT

G.O.Ms.No.127 Dated:19-10-2022.
Read the following:

1) G.O.Ms.No.214, G.A.(Ser.A)Deptt., dated:08.05.2001.
2) G.O.Ms.No.215, G.A.(Ser.A)Deptt., dated:08.05.2001.
3) G.O.Ms.No.95, G.A.(Ser.A)Deptt., dated: 14.09.2020.
4) G.O.Ms.No.96, G.A.(Ser.A)Deptt., dated: 14.09.2020.
5) G.O.Ms.No.99, G.A.(Ser.A)Deptt., dated: 06.09.2021.

***

**ORDER:**

In the G.O. first read above, an adhoc rule was issued to fill-up all the backlog vacancies of Scheduled Castes and Scheduled Tribes duly waiving the written examinations and interviews (oral test) for the Limited Recruitment to be conducted by the various Recruiting Agencies, except Andhra Pradesh Public Service Commission filling up the back log vacancies of Scheduled Castes and Scheduled Tribes in various categories of post and to make such selections only on the basis of the marks obtained in the qualifying academic examinations.

2. Government have decided to extend the time limit for filling up the backlog vacancies of Scheduled Castes and Scheduled Tribes as on date, for a further period up to 31.03.2023.

3. To fill up the backlog vacancies in Group-IV services under the purview of District Selection Committees, orders were issued in G.O. 2nd read above. To extend the time limit for filling up the backlog vacancies, the following amendment is issued to G.O.Ms.No.215, G.A.(Ser.A)Deptt., dt:08.05.2001 and as subsequently amended from time to time.

4. Accordingly, the following notification will be published in the Andhra Pradesh Gazette:-

**NOTIFICATION**

In exercise of the powers conferred by the proviso to article 309 of the Constitution of India and of all other powers hereunto enabling, the Governor of Andhra Pradesh hereby makes the following amendment to the Adhoc Rules issued in G.O.Ms.No.215, General Administration(Ser.A)Department, dated the 8th May, 2001 and as subsequently amended from time to time.

**AMENDMENT**

In the said Adhoc rule, for the expression "before 31st March, 2022", the expression "before 31st March, 2023" shall be substituted.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

**DR POLA BHASKAR**
**SECRETARY TO GOVERNMENT(SER&HRM)**

To
The Commissioner of Printing, Stationery & Stores Purchase, Vijayawada (with a request to publish notification in AP Gazette and to furnish 100 copies).
All Departments of Secretariat.
All Heads of Departments.
All District Collectors.
All District Judges.
The Registrar, High Court of A.P., Nelapadu, Guntur District.
The Secretary, A.P.Public Service Commission, Vijayawada.
The Law Department.
SF/SCs.

// FORWARDED::BY ORDER //

SECTION OFFICER

**అనుబంధం- II**

(జి.ఓ.ఎం.ఎస్.నెం.126 సాధారణ పరిపాలన (సేవలు-ఎ) విభాగం తేదీ: 19.10.2022.)

**GOVERNMENT OF ANDHRA PRADESH**
**ABSTRACT**

Recruitment – Filling up of backlog vacancies of Scheduled Castes and Scheduled Tribes – Extension of time limit up to 31.03.2023 – Orders – Issued.

---

GENERAL ADMINSTRATION (SERVICES-A) DEPARTMENT

G.O.Ms.No. 126 Dated:19-10-2022.

Read the following:

1) G.O.Ms.No.214, G.A.(Ser.A)Deptt., dated:08.05.2001.
2) G.O.Ms.No.215, G.A.(Ser.A)Deptt., dated:08.05.2001.
3) G.O.Ms.No.95, G.A.(Ser.A)Deptt., dated: 14.09.2020.
4) G.O.Ms.No.96, G.A.(Ser.A)Deptt., dated: 14.09.2020.
5) G.O.Ms.No.98, G.A.(Ser.A)Deptt., dated: 06.09.2021.

***

**ORDER:**

In the G.O. first read above, an adhoc rule was issued to fill-up all the backlog vacancies of Scheduled Castes and Scheduled Tribes duly waiving the written examinations including interviews (oral test) for the Limited Recruitment to be conducted by all Recruiting Agencies except the Andhra Pradesh Public Service Commission and the selection shall be made only on the basis of marks obtained the qualifying academic examinations passed by the candidates, so as to fill up the identified backlog vacancies. The time limit is being extended from time to time to fill up the backlog vacancies of Scheduled Castes and Scheduled Tribes up to 31.03.2022.

2. Government have decided to extend the time limit for filling up the backlog vacancies of Scheduled Castes and Scheduled Tribes as on date, for a further period up to 31.03.2023.

3. Accordingly, the following notification will be published in the Andhra Pradesh Gazette:-

**NOTIFICATION**

In exercise of the powers conferred by the proviso to article 309 of the Constitution of India and of all other powers hereunto enabling the Governor of Andhra Pradesh hereby makes the following amendment to the Adhoc Rule issued in G.O.Ms.No.214, General Administration (Ser.A) Department, dated: the 8th May, 2001 and as subsequently amended from time to time.

**AMENDMENT**

In the said Adhoc rule, for the expression "before 31st March, 2022", the expression "before 31st March, 2023" shall be substituted.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

Dr. POLA BHASKAR
SECRETARY TO GOVERNMENT (SER.&HRM)

To
The Commissioner of Printing, Stationery & Stores Purchase, Vijayawada (with a request to publish notification in AP Gazette and to furnish 100 copies).
All Departments of Secretariat.
All Heads of Departments.
All District Collectors.
All District Judges.
The Registrar, High Court of A.P., Nelapadu, Guntur District.
The Secretary, A.P. Public Service Commission, Vijayawada.
The Law Department.
SF/SC.

//Forwarded::By Order//

SECTION OFFICER

**అనుబంధం- III**

అభ్యర్థులకు సూచనలు:

1. దరఖాస్తుదారులు దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి, దరఖాస్తు చేసుకునే ముందు ఈ నియామకానికి సంబంధించి వారికి అన్ని అర్హతలు ఉన్నాయని నిర్ధారించుకొన్న తర్వాత మాత్రమే వివరాలను పూర్తిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి.
2. దరఖాస్తుదారు తప్పనిసరిగా దరఖాస్తులో పేర్కొనబడిన అన్నివిభాగాలను పూరించాలి మరియుhttps://www.gunturap.in/2023 వెబ్‌సైట్ ద్వారా మాత్రమే దరఖాస్తును సమర్పించాలి. వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచిన వివరాలు కంప్యూటర్ ద్వారా ప్రాసెస్ చేయబడతాయి మరియు అర్హత అనేదినోటిఫికేషన్ పరంగా నిర్ణయించబడుతుంది మరియు తదనుగుణంగా ధృవీకరించబడుతుంది.
3. వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న నిర్దేశిత విధానంలో ఆన్‌లైన్‌లోస్వీకరించబడిన దరఖాస్తులు మాత్రమే పరిగణనలోకి తీసుకోబడతాయి మరియు అభ్యర్థి ఆలస్యంగా లేదా అసంబద్ధంగా సమర్పించబడిన దరఖాస్తులకు జిల్లా సెలక్షన్ కమిటీబాధ్యత వహించదు.
4. దరఖాస్తుదారులు తప్పనిసరిగా .jpg ఫార్మాట్ ద్వారా అతని/ఆమె స్కాన్ చేసిన ఫోటో మరియు సంతకాన్ని తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలి.
5. వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసేటప్పుడు దరఖాస్తుదారులు తప్పుడు, తారుమారు చేసిన, కల్పితంగా సృష్టించబడినటువంటిసమాచారాన్ని ఇవ్వకూడదు.
6. ముఖ్యమైనది: -చేతితో వ్రాసిన/టైప్ చేసిన/ఫోటోస్టాట్ కాపీలు గల ప్రింటెడ్ అప్లికేషన్ ఫారంలు అంగీకరించబడవు.
7. అభ్యర్థి పిలవబడినప్పుడు,అన్ని ఒరిజినల్ సర్టిఫికేట్ లను జిల్లా సెలక్షన్ కమిటీ ముందు పరిశీలనార్థం సమర్పించాలి. ఒకవేళ అభ్యర్థులు వాటిని సమర్పించడంలో విఫలమైతే, అతని / ఆమె అభ్యర్థిత్వం తిరస్కరించబడుతుంది / అనర్హత చేయబడుతుంది.
8. **అభ్యర్థుల సౌకర్యార్థమై ఈ నోటిఫికేషన్ పూర్తి ప్రతిని తెలుగు భాషలో కూడా ప్రచురించటం జరిగినది. నోటిఫికేషన్ లో పేర్కొనబడిన ఏ అంశములోనైనా సందేహము ఉన్నయెడల ఇంగ్లీషు భాష నందు ప్రచురించబడిన విషయాన్ని ప్రామాణికముగా తీసుకొనవలెను.**

## అనుబంధం - IV

## షెడ్యూల్డ్ కులాల జాబితా

## (Definition 28 of General Rule - 2)

## SCHEDULE – I

(Substituted with effect from 27-07-1977 throughG.O.Ms.No.838,G.A.(Services-D)Department, dated 15.12.1977)

1 AdiAndhra

2 AdiDravida

3 Anamuk

4 ArayMala

5 Arundhatiya

6 ArwaMala

7 Bariki

8 Bavuri

9 Beda Jangam, BudgaJangam (In Districts of Hyderabad,Rangareddy, Mahaboobnagar, Adilabad, Nizamabad,Medak,Karimnagar,Warangal, Khammam andNalgonda)*

10 Bindla

11 Byagara,Byagari*

12 Chachati

13 Chalavadi

14 Chamar, Mochi, Muchi, Chamar-Ravidas, Chamar-Rohidas*

15 Chambhar

16 Chandala

17 Dakkal,Dokkalwar

18 Dandasi

19 Dhor

20 Dom, Dombara, Paidi,Pano

21 Ellamalwar, Yellammalawandlu

22 Ghasi, Haddi, Relli,Chachandi

23 Godagali, Godagula(in the Districts of Srikakulam, Vizianagaram&Vishakapatnam)*

24 Godari

25 Gosangi

26 Holeya

27 HoleyaDasari

28 Jaggali

29 Jambuwulu

30 Kolupulvandlu, Pambada, Pambanda, Pambala *

31 MadasiKuruva, MadariKuruva

32 Madiga

33 MadigaDasu, Mashteen

34 Mahar

35 Mala, Mala Ayawaru*

36 MalaDasari

37 MalaDasu

38 MalaHannai

39 MalaJangam

40 MalaMasti

41 Mala Sale,Netkani

42 MalaSanyasi

43 Mang

44 MangGarodi

45 Manne

46 Mashti

47 Matangi

48 Mahter

49 MithaAyyalvar

50 Mundala

51 Paky, Moti, Thoti

52 (Omitted)*

53 Pamidi

54 Panchama,Pariah

55 Relli

56 Samagara

57 Samban

58 Sapru

59 Sindhollu, ChindolluYatala (Srikakulam Dist. Only) Memo No. 8183/CV-1/2006-10SW(CV-I) Dept.,Dt.31.03.2008

60 Valluvan* (Chittoor and Nellore Dist. Only) Memo No. 8183/CV-1/2006- 10 SW (CV-I) Dept., Dt.31/03/2008

* As for the Constitution (Scheduled Caste) orders (Second Amendment) Act 2002, Act No. 61 of 2002

# షెడ్యూల్డ్ తెగల జాబితా

1. Andh, Sadhu Andh*
2. Bagata
3. Bhil
4. Chanchu (Chenchwaromitted)*
5. Gadabas, BodaGadaba, GutobGadaba, KallayiGadaba, ParangiGadaba, KatheraGadaba, KapuGadaba*
6. Gond, Naikpod, Rajgond, Koitur*
7. Goudu (in the Agencytracts)
8. Hill Reddis
9. Jatapus
10. Kammara
11. Kattunayakan
12. Kolam, Kolawar*
13. Konda Dhoras, Kubi*
14. KondaKapus
15. KondaReddis
16. Kondhs,Kodi,Kodhu,DesayaKondhs,DongriaKondhs,KuttiyaKonds,TikiriaKhondhs, YenityKhondhs, Kuvinga*
17. Kotia, Bentho Oriya, Bartika, Dulia, Holva, Sanrona, Sidhopaiko (Dhulia,Paiko,Putiya- omitted*)
18. Koya, DoliKoya, GuttaKoya, KammaraKoya, MusaraKoya, OddiKoya, PattidiKoya, Rajah, RashaKoya, LingadhariKoya (Ordinary), KottuKoya, BhineKoya, Raj Koya (Goud-omitted*)
19. Kulia
20. Malis (excluding Adilabad, Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Medak, Nalgonda, Nizamabad and WarangalDistrict)
21. Manna Dhora
22. Nayaks (in the Agencytracts)
23. MukhaDhora, NookaDhora
24. Pardhan
25. Porja, ParangiPerja
26. ReddiDhoras
27. Rona,Rena
28. Savaras, KapuSavaras, MaliyaSavaras, KhuttoSavaras
29. Sugalis, Lambadis, Banjara*
30. Thoti (in Adilabad, Hyderabad, Karimnagar, Khammam,

Mahabubnagar,Medak, Nalgonda, Nizamabad and WarangalDistricts)

31. Valmiki (in the Scheduled Areas of Vishakapatnam, Srikakulam, Vizianagaram,East Godavari and West Godavari Districts*)
32. Yenadis, ChellaYenadi, KappalaYenadi, ManchiYenadi, ReddiYenadi*
33. Yerukulas, Koracha, DabbaYerukula, KunchapuriYerukula, UppuYerukula*
34. NakkalaKurivikaran (Nakkala – A.P. Gazette, Part – III(B)Central Acts ordinance and Regulations Issue No. 05 Dt. 02/10/2003)
35. Dhulia, Paiko, Putiya (in the districts of Vishakapatnam, Vizianagaram*)

* As for the Scheduled Castes and Scheduled Tribes Orders (Amendment) Act 2002, Act No. 10 of 2003